# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.28.12.2018.**

## <u>నలుగురు సభ్యుల అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్</u>

### *నిందితుల వద్ద నుండి సుమారు 19.40 లక్షల చోరీ సొత్తు స్వాధీనం*

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్ గారి ఆధ్వర్యంలో దొంగతనాల నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు పాత నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్థులు, అనుమానాస్పద వ్యక్తులు మరియు బైకు దొంగతనాలకు పాల్పడే నేరస్థులపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.11.12.18న కాళేశ్వరరావు మార్కెట్ సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం, బిజ్‌నూర్ జిల్లాకు చెందిన ***<u>(1) ఫర్నిచర్ పనులు చేసే మహ్మద్ ముషారఫ్ (38) మరియు (2) రియలెస్టేట్ ఏజెంట్‌గా పని చేసే సంజయ్‌కుమార్ (35)లను అదుపులోకి తీసుకుని విచారించి రిమాండ్‌కు పంపడం జరిగింది.</u>*** అనంతరం వీరిద్దరిని న్యాయస్థానం ద్వారా పోలీసు కస్టడికి తీసుకుని విచారించి, వారి వద్ద నుండి ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలో వారు నివాసం ఉండే గ్రామంలో చోరీ సొత్తు స్వాధీనం చేసుకోవడం జరిగింది. వీరిచ్చిన సమాచారం మేరకు పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందితులు ***<u>ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేసే మహ్మద్ షాకిన్ (36) మరియు ఎంబ్రాయిడరీ పనులు చేసే మహ్మద్ రిజ్వాన్‌లను</u>*** ను ది.28.12.2018న అరెస్ట్ చేసి, పై ముద్దాయిలు వద్ద నుండి 655 గ్రాముల బంగారు ఆభరణాలు మరియు డైమండ్ లాకెట్‌తో కూడిన నల్లపూసల గొలుసు, రూ.40 వేల నగదు మొత్తం కలిపి సుమారు రూ.19.40 లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం బిజ్‌నూర్ జిల్లాకు చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన పట్టుబడ్డ నలుగురు నిందితులు మరియు పరారీలో ఉన్న మరో వ్యక్తి చెడు వ్యవనాలకు అలవాటుపడి సులబంగా డబ్బు సంపాదించి విలాసవంతంగా జీవించడానికి దొంగతనాలను మార్గంగా ఎంచుకున్నారు. ఈ నేపథ్యంలో రాత్రి మరియు పగటి సమయాల్లో బస్సుల్లో ప్రయాణిస్తూ తోటి ప్రయాణీకులు ఏమరుపాటుగా ఉండే సమయాన్ని ఆసరాగా తీసుకుని వారి బ్యాగుల్లో ఉన్న నగదు మరియు నగలను దొంగిలించి మార్గ మధ్యలో బస్సుదిగి వెళ్లిపోతారు. ఈ విధంగా నిందితులు హైదరాబాద్ నుండి విజయవాడ, విశాఖపట్నం నుండి విజయవాడ మరియు చెన్నై రాష్ట్రం మద్రాసు నుండి విజయవాడకు రాకపోకలు సాగించే బస్సుల్లో నాలుగు నేరాలకు పాల్పడగా, జరిగిన దొంగతనాలకు సంబంధించి కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో 2 కేసులు భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో 1 కేసు మరియు పటమట పోలీస్‌స్టేషన్‌లో 1 కేసు నమోదు చేయడం జరిగింది.

బస్సుల్లో జరుగుతున్న ఈ తరహా దొంగతనాలకు సంబంధించి సీసీఎస్ పోలీసులు నిఘా ఏర్పాటు చేయడం ద్వారా వీరిని అరెస్ట్ చేసి, వీరి వద్ద నుండి 655 గ్రాముల బంగారు ఆభరణాలు మరియు డైమండ్ లాకెట్‌తో కూడిన నల్లపూసల గొలుసు, రూ.40 వేల నగదు మొత్తం కలిపి సుమారు రూ.19.40 లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--